# ఆధునిక నీతి కథలు

## తాళ్లూరు నాగేశ్వరరావు

డాట్సన్ బ్లూబర్ కారు దిగి శ్రీనివాస్ మోహన్ అటు లక్ష్మీగణపతి ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు ఎయిర్‌కండిషన్డ్ గదిలోకి అడుగు పెట్టాడో లేదో, ఎగ్జిక్యూటివ్ టేబుల్‌పైనున్న బ్లూకలర్ టెలిఫోన్ గణగణా మోగింది. వెంటనే టెలిఫోన్ అందుకున్నాడు.

"హల్లో...."

"........"

"మనోరంజని కింద మనిషి పడ్డాడా? ఎక్కడ? ఎప్పుడు?"

"........"

"షంషాబాద్ దగ్గరా!....పావుగంటయిందా! ప్రాణం పూర్తిగా పోయినట్టేనా?....లారీ వాడిలేపి పారిపోయాడా?....పల్లెజనం లారీచుట్టూ మూగారా?....సరే! నే నొచ్చి సెటిల్‌చేస్తాలే!....నువ్వు సిటీలోకి ఏడువ్!"


టెలిఫోన్ పెట్టేశాడు శ్రీనివాస్‌మోహన్. మంగలంలో ఉప్పుగడ్డ పేలినట్లయింది మొహం. విసుక్కున్నాడు. వెధవది, ఈ సంవత్సరంలో ఆరునెల్లు కాలేదు, కంపెనీ లారీల కింద మొత్తం పదముగ్గురు పరలోకయాత్ర చేశారు కుతికెమేరకు తెల్లకాఫీ తాగి స్టీరింగ్‌దగ్గర కూర్చుంటే, రోడ్డుమీద మనుషులు కుక్కల్లాగే కనబడతారు గాడిదకొడుకులకు - అనుకొంటూ అకౌంటెంటును పిల్చాడు. పదివేలరూపాయలు పట్టుకొని కార్లో కూర్చోమన్నాడు. డ్రైవరు సాంబయ్యను తీసుకొని వెంటనే షంషాబాద్ బయల్దేరాడు శ్రీనివాసమోహన్.

రోడ్డువక్కనే ఆగివుంది మనోరంజని బెంజిలారీ. చుట్టూ జనమున్నారు. లారీముందు గోనెపట్టాలో ఓ పాతికేళ్ళ యువకుని శవం వుంది. ఆ గోనెపట్టా నిండా గడ్డకడుతూన్న నెత్తురుమరక లున్నాయి.

కారు ఆగగానే కారుచుట్టూ జనం మూగారు చల్లారని కోపావేశంతో.

లారీకి, లారీమీదున్న లోడుకుకూడా ఇంకా దేమేటి ఏమీ జరగలేదు.






Imageads-AL-1293 Tel

డ్రైవర్నూ, లారీని బంద బూతులు తిట్టాడు శ్రీనివాసమోహన్. మిగతా జనాన్ని దూరంగా వుండమని చనిపోయిన ఆ యువకుని తండ్రినీ, ఇద్దరు బాబాయిల్నీ పిల్చాడు.

డ్రైవరు సాంబయ్య మెల్లగా లారీదగ్గర కెళ్ళి, చడీచప్పుడు కాకుండా బ్రేకులు తప్పించాడు.

"ఘోరం జరిగిపోయింది. ఏం చేస్తాం? ఆ కుర్రవాడి కర్మ అలా రాసి పెట్టుంది. డ్రైవర్ పారిపోయాడు. నేరంచేసినవాడు నాలుగేళ్ళదాకా కనిపించడు. వాడి సంగతి వొదిలేయండి. ప్రాణం పోయినవాడికి మళ్ళీ ప్రాణంపోయడం మనవల్ల కానిపని. మనం మనం వ్యవహారం పరిష్కారం చేసుకోవడం మేలు." అన్నాడు శ్రీనివాసమోహన్ గొంతులోకి దుఃఖాన్ని రప్పించి.

"ఎట్లా!" అన్నాడు పెద్దబాబాయ్.

"మావాడి ప్రాణానికి ఖరీదు కడతారా?" అన్నాడు చిన్నబాబాయ్.

"మీరేం చేయమంటే అది చేస్తాను" అన్నాడు శ్రీనివాసమోహన్ అయోమయంగా.

"వాడి కింకా పెళ్ళికాలేదు. రోజుకు పదిహేను రూపాయలు సంపాయించు కుంటున్నాడు. ఎంతో భవిష్యత్తుంది" అన్నాడు పెద్దబాబాయి.

"కాదనను. కాని దారుణం జరిగిపోయిందిగా! పరిహారంగా నన్నేం చేయ మంటారు?" అన్నాడు శ్రీనివాసమోహన్.

"యాభై వేలివ్వండి" అన్నాడు చిన్నబాబాయ్.

"లారీ ఖరీదే యాభై వేలు లేదు. మరీ అన్యాయంగా అడుగుతున్నారు" అన్నాడు శ్రీనివాసామోహన్.

చనిపోయిన యువకుడి తండ్రి నలభై వేలు అడిగాడు.

పోలీసు రిపోర్టు ఇస్తామన్నాడు పెద్దబాబాయ్.

దానివల్ల డ్రైవరుకు శిక్ష పడుతుందేతప్ప పైసా డబ్బు రాదు అన్నాడు శ్రీనివాసామోహన్. పై పెచ్చు ఎస్. పి. దగ్గర్నుంచీ పోలీసు కమీషనర్‌దాకా అయ్యగారికి ఆప్తమిత్రులని అకౌంటెంట్ చెప్పాడు. వాళ్ళు నీళ్ళుకారిపోయారు.

ముప్ఫైవేలు....

పాతికవేలు....

పదిహేనువేలు....

పదివేలు....





# రెక్సోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...





## మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

రెక్సోనాలో ఉంది సహజసిద్ధమైన
నాలుగు నూనెల సమ్మేళనం—
హాపుషా (దేవదారు జాతి), సరళం. రెక్సోనాతో స్నానం
చెయ్యండి—అది మీ చర్మాన్ని మృదువుగా
మెరిసేలా ఉంచుతుంది,
మీరెంతో ఇష్టపడే
పరిమళాన్ని చర్మంపై
నిలిపి గుబాళింపజేసే
రెక్సోనా మీ చర్మ
సంరక్షణ కోసం
సహజమైన సాధనం.




## రెక్సోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RX.78-1710 TL

"మేం కూలీనాలీ చేసుకొని బ్రతికేవాళ్ళం. మా ప్రాణాలకు మేం ఎట్లా ఖరీదు కట్టడం? మీరే దయచూపండి, ధర్మప్రభువులు" అన్నాడు చనిపోయిన యువకుని తండ్రి దీనాతిదీనంగా.

"ఆ విషయం నాకు తెలుసు. నాకు ముప్పై లారీలున్నాయి. ఆ లారీలకింద ప్రతినెలా ఇద్దరో ముగ్గురో పడి, సాక్ష్యం ఇవ్వడానిక్కూడా అవకాశంలేకుండా పాపం పోతుంటారు. వాళ్ళ ప్రాణాలకు నేనే జాలితో, దయతో, సానుభూతితో విలువకట్టి, ముట్టజెపుతూ వుంటాను. ఒప్పుకోకపోతే కేసు పెట్టమంటాను. మనిషి పోయింది కాక కోర్టులచుట్టూ తిరగడానికి బోలెడు ఖర్చవుతుంది. కాబట్టి...."

బేరమాడేశక్తి సన్నగిల్లిన ఆ యువకునితండ్రీ, బాబాయిలూ శ్రీనివాస మోహన్‌కేసి ఆత్రంగా చూశారు.

"మూడువేలిస్తాను. మనలో మనం పరిష్కారం చేసుకుందాం" అన్నాడు శ్రీనివాసమోహన్.

పోలీసు పటేల్‌కున్న వెయ్యిరూపాయల అప్పు, అల్లుడికి కట్నంకింద ఆరొందలు ఆర్నెల్లనుంచి ఇవ్వని బాధ్యతా, పొలం తాకట్టుపెట్టి షావుకారుదగ్గర తెచ్చిన పదిహేడువందల రూపాయల బాకీ జ్ఞాపకానికొచ్చాయి చనిపోయిన యువకుని తండ్రికి.

ఆ మొత్తం చాలదని బాబాయిలు బిగ్గరగా అరిచారు.

అంతకంటె ఎక్కువ ఇవ్వనని మొండికేశాడు శ్రీనివాసమోహన్.

చనిపోయిన యువకుని తండ్రి చిట్టచివరకు మూడువేల పరిహారానికి విధి లేక ఒప్పుకొన్నాడు. అకౌంటెంట్ వెంటనే ముప్పై వందరూపాయలనోట్లు మూడుసార్లు లెక్కించి ఆ తండ్రి చేతిలో పెట్టాడు.

డాట్సన్ బ్లూబర్డ్ కారు బయలుదేరింది.

దానివెంట మనోరంజని లారీని స్టార్ట్‌చేశాడు డ్రైవరు సాంబయ్య.

అక్కడ చేరిన గుంపులో తాటాకుమంటలాంటి ఆవేశం నీళ్ళు పడ్డప్పటి నిరుత్సాహంగా మారిపోయింది.

*బేరమాడడంలో పేదవాళ్ళు బలహీనులు*

---

# ఆదర్శాలయం

చిలకోటి శ్రీనివాసులు



తీక్షమైన యెండని లెక్కచెయ్యకుండా చెమటకారే జిడ్డుముఖాన్ని చేతి రుమాలుతో తుడుచుకొంటూ వడిగా నడిచి ఆఫీసు ప్రాంగణంలో అడుగుపెట్టాడు సూర్యం. అప్పటికే పదిమందికి పైగా హాజరై ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అందరూ యించుమించు అతని యీడువాళ్ళే— అతనిలాగే అక్కడ జరగబోయే యింటర్వ్యూకి వచ్చిన వాళ్ళే. అందరిలోనూ ఎర్రపాంటూ— బొమ్మల షర్టు వేసుకొన్న వ్యక్తి హుషారుగా కన్పిస్తున్నాడు అతనిలో ఏదో ప్రత్యేకత కన్పడుతోంది. అందరూ అతనివైపే యెగాదిగా చూస్తున్నారు. అన్నిటికీ దేవుడున్నాడని అతనిమీదే బారంవేసి బెంచిమీద కూర్చున్నాడు సూర్యం.